# ప్రియదర్శిని

ఎం. రామకోటి

"కర్పూరబొమ్మా... నా తల్లి చందనబొమ్మా దానికేం

ఆ కళా ఆ మడియురావాలిగాని... ఏం దాగుతుందమ్మా.... కళ్ళలోం చొచ్చినా కక్కొచ్చినా ఆగుతుందా... ఎప్పుడు రావాలో ఏవో.... అంతా వాడిదయ" అని కణతలమీద గుప్పిళ్ళతో దిగులు చూపులు చూస్తూ దిష్టి తీసేస్తుంటుంది బామ్మ: నిర్మలకి లోకంలో వున్న ఒకే ఒక్కతోడు.

కాంతి ప్రవాహాలంటి వెలిగి వుంకీ చిమ్మిపడే ఉపరితలం వుండాలి. అందం వాడిపోరాంటే తన్మయం చెందని సొగసపడే మనసుండాలి, ముగుద నడుమా సొగసూ ఘుమ ఘుమలాడాలంటే పడుచువాడి చోహద ముందాలి చదువూ సంధ్యా సకాలంలో పూర్తయినా, ఉద్యోగం, సద్యోగం పెళ్ళేసంలా సమకూడినా నిర్మల నిర్మలంగానే వుండిపోయింది. ఆఫీసుకి వెళ్ళే నిర్మలని చూసి నాచీలు దిద్దుకుంటారు. దరూ. ఓసమాలు మొదలు వుద్యోగం దాకా నిమిషం కూడా ఆలస్యం చెయ్యలేదు నిర్మల. కాని లేకుంటా జీవితంలోనే అన్నీ వున్నా ఐపోతవమే తక్కువైంది.

నిలువుటద్దం ముందు నిలువెత్తు అందం, నిలువెత్తు చందమా, నవ్వుకుంటోంది 'మేడ' గదిలో నిర్మల. బిలబిలాగా జడల్లేసుకుని, ఎంత దువ్వినా అదుపులోకి రాని వుంగరాలు చుట్టుకుపోతున్న కొనపాయల్ని వాటి కర్మానికి వదిలిపెట్టేసి, వెన్నెలబంతి లాంటి మల్లెచెండు జడలో తురుముకొని, నా జడ వేస కొన్ని వేసుకుంటూ, యమునా ఒక్కసారైనా తిరిగి ఓరగా చూసుకుంటూ అద్దంలో ముస్తాబౌతోంది నిర్మల.

"ఎంత బాగున్నావే.... అబ్బ!.... ఏదీ.... ఒక్క.... అబ్బ!.... ఇయ్యవే" అంటూ ముద్దుకువంగింది అద్దంలో అందం, నిర్మల నీడ.

చీరకుచ్చిళ్ళు సవరించుకుంటూ మడతల మడుగున వుండిపోయిన జరీ అంచు కనబడాలని పైట సరుకుంటూ గతుక్కుపడి వెనక్కి తగ్గింది నిర్మల. పండు నారింజరంగు పానకంలా కిటికీలోంచి కరిగి పారుతున్న సాయంత్రాలం నీరెండ గదంతా అలుముకున్న

స్వర్ణయోగంలో ముంచెత్తి మలామా చేస్తోంది. పల్లె గడ్డిమీద చెల్లా చెదురై పోయిన మంచి ముత్యాల్లాగ నీలిగగనంలో కొంగల జంటలు గుంపులుగుంపులుగా జారిపోతున్నాయి. సముద్రంలో ఆకాశం షోకు చేసుకుంటోంది. వన్నూ మిన్నూ ఏకమై పోయి పరవశం చెందిపోతున్నాయి. అన్ని లోకంలో మైమరచిన జంటలే, కాని నిర్మలే ఒక్కర్తి. చక్కదనాల చుక్క. చదువులబేటి. సొగసు లేదా, యోగం లేదా? కలిమి లేదా, అంతసు లేదా? తనకేం లోటుంది? ఏం లోపం వుంది? జీవితంలో జతగాడే కరువై పోయేడు!

"ఏం?.... నాకేం తక్కువనీ?.... నే నెందుకిలా వుండిపోయేను! భగవంతుడా... ఆడపడుచుకేం కావాలి?... తాళిబొట్టు, మంగళవాద్యం ... ఇంత చిన్న వరం ఇవ్వలేవా?... ఈ బతుక్కింక వసంతం లేదా.... ఇంతేనా.... మోడై వడిలి వాడి పోవలసిందేనా!... అంతేనా.... అంతేనా" అనుకుంటూ నిస్పృహతో నిట్టూర్చింది నిర్మల.

తన వాలుచూపు కోసం, వక నవ్వులకోసం, వలపుకోసం, వగపు కోసం ఎంత మంది తహతహ లాడే వారు! ఎంతమంది ఆరాధించేవారు? ఒక్కరైనా అంకితం చేసుకున్నారా? చిను ఏలు రాలి తీగలు సాగుతున్న పండు తేనె చప్పరించి చెక్కర్లుకొట్టి చక్కా పోదామనుకున్న కందిరీగలే అందరూ. ఎవరికని మనసిస్తుంది? ఎలా అర్పించుకుంటుంది? తీరా నోరువిప్పి ప్ర పడితే పెళ్ళా అని వడగులుతారు. ఆఫీసుల్లో, డిన్నర్లలో, కాన్ఫరెన్సుల్లో అందరికీ తన సాహచర్యం కావాలి. సహజీవనం అంటే మొహం మొత్తుతుంది. మర్యాదగా ఒక్కరూ ముందుకిరారు. వచ్చినా వాళ్ళందరూ పెళ్ళాం, పిల్లలతో వచ్చుగా వున్నవాళ్ళు. "పెళ్ళైన వాళ్ళకేం పోయే కాలంవో! ఇంట్లో ఇల్లాలుండాలి, ప్రేమకి ప్రియురాలు కావాలి... అమ్మ బాబోయ్ దొంగవెధవలు ... వీళ్ళని నమ్ముకుంటే యింకేమైనా వుందా.... కుక్కతోక పట్టుకుని గోదావరీదినట్టే ... హమ్మో..." అని బతుకుజీవుడా అన్నట్టు అప్పుడప్పుడు గుండెలదుముకుంటుంది నిర్మల

వయసు దాగుతుందా? వంపులూ సొంపులు దాగుతాయా? రాబందులా రెక్కలు జాపి గాలి గుమ్మ [illegible] కుంటూ మీదపడే కాలాన్ని ఎవరాపగలరు? గీత బాగుండాలి. సమయం రావాలి, తగినవాడు దొరకాలి. ఎన్నో కలిసిరావాలి ఆలోచనల్లో, అనుమానాల్లో, విమర్శల్లో, వితర్కాల్లో కాలం దొర్లిపోయింది. ముప్పయో పడిలో పడిపోయింది నిర్మల.

"అయ్యో అయ్యో ... సుడులుండా ... వాటిలో ముచ్చటైన కెంపులుండాలి ఏవీ? ... ఆ కెంపులేవీ? .... ఏమైపోయాయి చెప్మా" అనిపిస్తూ గాబరాగా బుగ్గల్ని తడుముకుంటూ ముందుకి వంగి అద్దంలో మరీ మరీ చూసుకుంది నిర్మల.



"ఇదిగో ఇక్కడే కెంపులే నిర్మలమ్మా.... కరిగిపోయి, కరిగిపోయి నా రంపముపోయేయి తల్లీ నిర్మలా.... కాలంలో కలిసిపోయేయమ్మా" అని నన్నుచూసి వెక్కిరించింది, అద్దంలో నిర్మల.

"నా కర్మ.... ఎందుకిలా నవ్వుతావు? నేనేం అన్యాయం చేసేను కాలానికి?.... నన్నెందుకింత చిన్నచూపు చూసింది కాలం? నన్నెందుకు దగా చేసింది... నా సంపదెందుకు దోచుకుంది? కాలమంటే నాకెంత గౌరవం! దానికేనా కాలం చూపించవలసిన మర్యాదా!... హుఁ" అని నిస్పృహపోయుంగా. పుడుకపోతతనంలో కొంగు నోట్లో కుక్కుకుని దుఃఖ పడింది నిర్మల.

"కాలాన్ని గౌరవించేనని పెద్ద కబుర్లు చెబుతున్నావే! కాలాన్ని... నువ్వు... గౌరవించేవా! ఎవరి దగ్గర కోస్తున్నావే నిర్మలా... ఒంటిమీద తెలివుంచుకుని మాట్లాడవే" అంటూ హెచ్చరించింది నిర్మల ప్రతిబింబం.

"ఎందుకు?"

"ఎందుకా? నువ్వు కాలానికి బానిసవి, నిర్మలా. ప్రగల్భాలెందుకు

పలుకుతావు. గొంతునుపట్టుకున్న యజ మాని వెనక వెంబడించి తోస్తుంది కుక్క. పోకేం చేస్తుంది?"

"నేనా!... నేనా!" అని నిశ్చేష్టు రాలై పోయింది నిర్మల.

"ఆహా నువ్వే నువ్వే. మువ్వాటికీ నువ్వే కొంచెం జ్ఞాపకం తెచ్చుకో... కాలం నీకు మంచికాలంలో వున్న కుర్రాణ్ణి చూపించింది. నీ ముందు వాసిడు సుందరం నీ కొంగు పట్టుకు తిరిగేడు. నువ్వతడి కళ్ళల్లో ఎన్ని మార్లు దాగున్నావు! చూపుల్లో ఎన్నెన్ని కథలు చెప్పేవు? ఎన్ని వలపులు గుప్పించేవు? సుందరం నిన్ను ఆరా ధించేడు మనసిచ్చేడు, ప్రేమించేడు. నీ జీవితంలో అడుగుపెట్టేడు సుంద రం. నువ్వెందుకు చెయ్యివ్వలేదు? ఏం వద్దన్నావా? అం? ఎందుకు వునురు పెట్టేవు? కూటాడవేం?... నువ్వెందు కతని జీవితంలో జొరబడలేదు? చెప్పూ?" అంటూ ఫెళఫెళా నిలదీసి అడిగింది గాజు పంజరంలో నిర్మల.

ఉలిక్కిపడింది నిర్మల. తన పేరు వింటేనే మైకం కమ్మేది సుందరానికి ఎంత మత్తుగా చూసేవాడు సుందరం! తనొక్కరోజు కాలేజీకి రాకపోతే గంగవెర్రులెత్తిపోయేవాడు. తనెందుకు సుందరంలో ఐక్యం కాలేకపోయింది? పోనీ పెళ్లి చేసుకుందాం అని సుంద రం ముందుకి రావద్దూ?... అడిగేడా?

"అడుగుతాడా? వెర్రిమొహంవా. మనసు పసిగట్టి, చూపుల్లో భావం చదు వుకోలేవూ? పెద్ద చదువులు చదివిం దట మొద్దు పెద్దమ్మ. అర్థమయ్యేలా చూడాలి అడిగీ అడగవట్టు ఆ విషయం కదిపి పిచ్చెక్కించాలి. ఆ మత్తులో పెళ్లి బాలి అడిగించుకోవాలి. అంతే గాని "నాకేం తక్కువైనదాన్ని. కావలసినవాళ్ళే వస్తా మనుకుని బిగుసుక్కూ చుంటే ఎలా? ఇంతకీ ఏముటా అందం? సంధ్యకన్న చక్కనిదానివా? వెన్నెలంత చల్లనిదానివా? వాటినీ ఆరాధిస్తారు కాని ప్రేమించి పెళ్ళాడ తామంటే పిచ్చిదానా. కొంచెం ఆలోచించే నిర్మలా. పోనీ నువ్వే అడగలేక పోయేవూ? ఏం నామోషీయా?" అని సాధించింది. నిర్మల అందం, అద్దంలో అందాల నీడ.

"అబ్బ! చాల్లేవే బాబూ. తన్ను దొరికితే సాగదీస్తావు. సరే అడిగేనే అనుకో... అబ్బ! ఎలా అడగమన్నావే సిగ్గూ శరం వున్న ఏ ఆడదైనా నోరు విప్పి అడగ్గలదా?.... మగసిరిగలవాడు మనసిచ్చి మనుగడ కావాలంటే కాదంటానా? ముందుకి రావాలి, అడ గాలి .... ఆడవాళ్ళనుగు కారేమిటే! మరీ చోద్యం చెబుతావు" అని ఆవే శంగా సమర్థించుకుంది నిర్మల.

"నువ్వు తగనన్నేనా?" అంది అద్దంలో నిర్మల.

"ఏం అడగొద్దన్నానా మంత్రం వేసేనా, కనికట్టు చేసేనా?"

"ఆఁ ఆఁ.... వాడికి మతిపోయిం దాకా అదేదో చేసే వుంటావు. నీ పాదాలు పట్టుకునే సమయానికి పిచ్చి వాళ్ళతో వేగడంవెలాగని తప్పించుకు తిరిగేవు. ముప్పుతిప్పలూ పెట్టేసేవాడు

చెరువుల నీళ్ళు తాగించేవు.... తెలివి తెచ్చుకున్నాడు సుందరం, తప్పు కున్నాడు"

"తప్పంతా నామీదే రుద్దుతున్నావు. ఎక్కడి తంజావూరు, ఎక్కడి సుందరం? తెలుగువాడా. ఒక కులంవాడా? కాదు. పోనీ అవన్నీ ఎలాగో సరు కుందాం అనుకున్నా బామ్మేమైపో వాలి? సుందరం బామ్మని ఆదరిస్తాడా? మధ్యనీ ముసలేవిటని ఏదరించు కుంటే బామ్మేమైపోతుంది! బెంగెట్టుకు చచ్చిపోదూ...." అని లోలోపల గొణుగుకుంది నిర్మల.

"నువ్వేమనుకుంటున్నావో తెలు సులే. ఎంత చదివినా ఇంగితజ్ఞానం లేదే నిర్మలా కన్నె చెరపటి పిల్ల వెళ్ళి పోతుందంటే తల్లైనా బామ్మైనా ఏ ఆనది సంతోషంగా కంటికి దూరమవ డానికి యిష్టపడదంటావు? ....పెళ్ళవ లేదని కంట తడిపెట్టే బామ్మ నువ్వు పెళ్ళికూతురైతే గుండెమీద కుంపటి దించుకుని కారుణ్యం కురిపిస్తూ అత్తా రింటికి సాగనంపుతుంది.... అదృష్టం ఒక్కమారే తలుపు తడుతుందే నిర్మలా. కనురెప్ప లాడిస్తూ పలకరించేడు. తలుపు తెరవమన్నాడు వినిపించుకోనట్లు పడుకున్నావు అవునా?"

"అదేం కాదు. అన్నీ నువ్వే అను కుంటున్నావు" అని అబద్ధం ఆడింది నిర్మల.

"పోనీ ఏమనుకుంటున్నావో చెప్పు?" అని సాధించింది అద్దంలో బింబం.

"నువ్వన్నట్టు సిగ్గువిడిచి అడిగే సనుకో. తీరా సుందరం ఒప్పుకోకపోతే సిగ్గు సిగ్గు. అడిగితే ఒప్పుకుంటాడని నమ్మకం ఉందా? తనే దగ్గరికి రాలేక పోయేడూ- ఒక్కమాట నోరుతెరిచి అడి గితే రత్నాలు రాలిపోతాయా. అడిగితే అతనిదేం పోయింది?" అని తప్పేం లేదని చెప్పబోయింది నిర్మల.

"సుందరం అడిగితే నువ్వు "ఊ" అంటావని నమ్మకం వుందా?"

"నన్నంతైనా అర్థం చేసుకున్నాడు సుందరం?"

"సుందరాన్నంతైనా అర్థం చేసు కున్నావా?"

"సుందరమే అడిగుంటే కరిగి పోయి అమాంతం అతనిలో లీనమై పోయేదాన్ని."

"ఈ కబుర్లకేంలే. అడిగిందా కానీ"

"ఎందుకలా ఎత్తిపొడుస్తావు.... ఎవడేనా సరే ముందుకొచ్చి పెళ్ళాడమని అడిగితే చెయ్యి జాచినా అందుకోని మనసారా అంకితమైపోనూ. అయినా నా వెర్రిగానీ ఈ వయసులో అన్నీ వెలారిపోయిన నన్ను చూసి మోజుపడే వాడెవడు? ఇంకా నాకు పెళ్ళయ్యే టంత అదృష్టమా ఈ జన్మకి? అని నిరాశతో వుసూరుమంది నిర్మల.

"ఆ కబుర్లేనా, లేకపోతే నిజం గానా? చూస్తానుగా" అంటూ అక స్మాత్తుగా [illegible] అద్దం.

రెప్పలార్పకుండా వెలితిచూపుల

చూస్తూ అద్దం ముందు అల్లో చిస్తూ కూర్చుండిపోయింది నిర్మల. ఆనందమయ ప్రపంచంలో అణిగి పొంచివున్న చింతలా, ఆకాశంలాంటి నిర్మల విశాల నేత్రాలలో నీలి తెరలు రెపరెపలాడుతున్నాయి. ఆమె కళ్ళలో నీలంగా వేదన ప్రవిస్తోంది. చేరే సిన తలుపులు తోసుకుని గదిలో ప్రవేశించేడు ఎదురింటి మోహన్. చేతిలో పుస్తకాన్ని నులవల చుట్టేస్తూ నవ్వుతూ అద్దంలోకి చూస్తూ నిల్చున్నాడు. అద్దంలో నిర్మల కొంటె నవ్వు నవ్వింది మోహన్ వచ్చేదన్న సందడికో అద్దంలో గూడుపఠాణీ కనిపెట్టలేదు నిర్మల. అద్దంలోంచి మోహన్‌ని చూస్తోంది నిర్మల. మోహన్‌ని చూస్తున్న నిర్మలని ఓ కంట కని పెడుతోంది అద్దంలో నిర్మల.

"రండి రండి మోహన్ గారూ... కూర్చోండి ... నూరేళ్ళాయుష్షు మీకు... మీ గురించే అనుకున్నాము ...ఇప్పుడిప్పుడే. కబురంపుదామనుకుంటున్నాము ... మీరే వచ్చేరు. ఇక్కడికి ముందుకి లాక్కొని కూర్చోండి... ఐ జస్ట్ థాట్ యూ... యూ ఆర్ హియర్" అని సరదాగా నవ్వుతూ వెనక్కి తిరక్కుండా అద్దంలోంచే పలకరిస్తూ మోహన్‌ని ఆహ్వానించింది నిర్మల.

"అంటే... తమరు నా గురించా


## ఉదరాంతకి

వంటి పిల్లల సమస్త అనాసలు, లివర్ అండ్ ప్లీహ వ్యాధులు నివారించి ఆరోగ్యవంతులుగా చేయును.

## అమృతసంజీవినీమాత్రలు

గర్భిణీ స్త్రీలకు కలుగు సమస్త వ్యాధులను పోగొట్టి తల్లికి, గర్భస్థ శిశువునకు బలము కలిగించి సుఖప్రసవమ్ము, సత్సంతానము కలుగజేయును.

## శ్రీ భుజంగరా వైద్యశాల

ప్రొప్రయిటర్సు 'భిషక్‌శిరోమణి' పొన్నాడ పేరయ్య అండ్ సన్సు

తాళ్ళరేవు, తూర్పుగోదావరిజిల్లా.

కోయిలరో లేదో ఎదుట వద్దానం బాగు ... అంతేనా ... యూ ఆర్ హాఫ్ ది డెవిల్ అండ్ హాఫ్ వర్ హి ఈజ్ ... ఎంత గమనువారండీ .. దెయ్యాలా ఉన్నావా నేనూ అనడినండి ... ఏంచేస్తాం.. ఏం చేసినా అనగలరు ... మీకేంబుంది ? .. వేళా కోళంకాకపోతే .. నిర్మలగారూ ... నమ్మే స్తానసే చెప్పేరా! ... మీరు .! నమ్ము! కబురంపుదామనుకున్నారా! ... ఏమిటీ సంగతి ... ఒక్కమారుగా నామీద ఇంత దయ పుట్టుకొచ్చింది?" అన్నాడు తబ్బిబ్బుపడుతూ మోహన్.

"సామ్యం తెమ్పుకు ఉదుక్కుం బారేం మోహన్ గారూ?. దెయ్యాలంటే అంత చవగ్గా వున్నాయి మీకు... దెయ్యం అంటే దేవుడికి వికృతి ... దెయ్యాలంటే ఏం అనుకుంటున్నారో మోహినీదెయ్యాలూ కామినీ దెయ్యాలూ .... మనుషుల కన్న అందంగా వుంటాయి ... ఆ మాత్రం తెలీదండీ .. ఇక్కడ పెద్ద కిస్సెస్ చేస్తున్నారు.. నాకు దెయ్యాలంటే చాలా ఇష్టం నమ్మండి"

"మీరు దెయ్యాన్ని చూసేరా నిర్మలగారూ? . అది చెప్పకాని నేనా కబురంప బోయేరు?"

"ఆఁ చూసేను ... మోహన్ గారూ చూస్తున్నాను . ఎంత బాగుంది! ఎంత అందంగా ఉందో . చూడ ముచ్చటగా ఉంది" అంటూ విరగబడి నవ్వింది నిర్మల.

"ఆఁ! ... అదా సంగతి ... దొరికేను గదా అని ... పోనీలెండి.... నా గురించి మీరు అంటేనా అలా అంటే అంతే చాలు" అని వెర్రివాగులా నవ్వు నవ్వేడు మోహన్.

"అదేమిటండీ ... అలా చిన్నబోతారూ .. మీరు బ్యూటిఫుల్ దెయ్యం ... అందమైన నవ్వులు గురించి, అమాయకమైన నవ్వులు గురించి నేనెప్పుడూ ఆలోచిస్తూనే వుంటాను మోహన్ ... మీరు నా ఆలోచనల్లో లేనిదెప్పుడు?" అని పెదాలు బిగించి ముగ్ధమనోహరంగా, మధుర మధురంగా ఒక్క చిరునవ్వు చిందించింది నిర్మల.

"నిర్మలా ... మీరు.. నిర్మలా ..!" అంటూ కోరికల పందిరిలో ఎగిరిపోతున్న మనసు చిక్కబట్టలేక దూకుడుగా లేచి ముందుకి దూకబోయేడు.

"దెయ్యాలు చాలా అందంగా ఉంటాయి మోహన్ ... అంత తొందర పడిపోతున్నారేం ... ఇప్పుడేం పనుంది? వెళ్ళరుగాని లెద్దురూ... కూర్చోండి కొంచెం సేపు, సరదాగా కబుర్లు చెప్పుకుందాం .. వచ్చిందగ్గర నుండి పోతాను పోతానని ఒకటే చిందులు తొక్కుతున్నారు బాబూ ... ఊఁ .. కూర్చోండి" అంటూ అభిమానంగా గదుముగా అర్డరు వేసింది నిర్మల.

నురుగులు కక్కుతూ దాట్లువేసే గుర్రంలా వశం తప్పుతున్న ఆవేశా

నికి తాళంవేసి, ఉస్సురంటూ వెనక్కి తగ్గిపోయి కుర్చీలో చతికిలబడ్డాడు మోహన్. అద్దంలో చూస్తూ కూర్చోయి నిర్మలని అమాంతం పెనవేసుకుందామని ఆరాటపడుతూ అద్దం లోంచే నిర్మలని లాగేస్తున్నాడు.

"అబ్బ! రాతి గుండెలండీ మీది... ఏమిటుండీ ఆ పుస్తకం, అంతలా నవ్వేస్తున్నారు?" అని చీత్కరించింది నిర్మల.

"స్త్రీ" అని సిగ్గుపడి తలదించి ఒడి బిగువు తగ్గించేడు.

ఆఁ! స్త్రీనా! అంత నిర్లక్ష్యంగా నవ్వేస్తున్నారా! బాగా లేదండీ. కొంచెం సున్నితంగా నవ్వుకోండీ..." అని పకపకా నవ్వింది నిర్మల.

మోహన్ చేతిలో నలిగిపోతోంది స్త్రీ. నిర్మల మనస్సులో నలిగిపోతున్నాడు మోహన్. ఇద్దరిమధ్య నలిగిపోతోంది అద్దంలో నిర్మల.

"బాబోరే మీతో మాట్లాడ్డం చాలా కష్టం సుమండీ" అన్నాడు విసిగిపోతూ మోహన్.

"అంతేనా ... ఊఁ... ఏమిటుందా పుస్తకం? నవలా?"

"అవునండీ ... పెళ్ళి కాకుండా వుండిపోయిన ఆడదాని ఆగచాట్లు ... చాలాబాగా రాసిందండీ. ఆ రచయిత్రి ఎవరోకాని."

"ఏదేదీ ... చూడనియ్యండి" అంటూ పుస్తకం కోసం చేయి జాపింది నిర్మల.

వేళ్ళు తగులుతాయేమోనని భయపడ్డాడు మోహన్. అది కనిపెట్టి పుస్తకం లాగి అందుకుంది నిర్మల. నిలువుటద్దము ముందు కూర్చొని పేజీలు తిప్పుతోంది. తలవొంచుకుని పుస్తకం తిరగేస్తూ అద్దంలోంచి ఓరకంట కనిపెడుతోంది మోహన్ని. తన్మయతలో వున్నాడు. తనవైపే కళ్ళప్పగించి చూస్తున్నాడు. మంచి వయసులో వున్నాడు, అందమైనవాడు, సంపాదనాడు, చదువుకున్నవాడు. అన్నీ వున్నవాడు. పాతికేళ్ళుండవూ? పైనే వుంటాయి. ఎందుకుండవూ ముప్పైలోపే అషను. తనకన్న చిన్నవాడే మరి. తెలివి తక్కువ వాడా? ఊఁహూ కాదూ, చూసుకోదూ? వయసు మీరిపోయిందీ తనకి. తన నెందుకు చేసుకుంటాడూ? తనే వుండేదేకే కో అంటే కాదో కొలువు. అతనికేం? తనుతగదా? ఏం ఎందుకు తగదూ? వయసకేముంది. మనసుంటే ఎంత లేదా. ఐదారేళ్ళు, అంతేనా. అడుగుతే ఏమంటాడో! చేసుకుంటాడా, అంతే ఆడ్డాలేమూ. పోనీ అడిగి చూస్తే... మథనపడిపోతోంది నిర్మల.

"ఏమండీ నిర్మలగారూ ... నే వెళ్ళిపోయింతరువాత చదువుకోరాదూ... ఇప్పుడే చదవాలా?" అంటూ విసుక్కున్నాడు మోహన్ నిశ్శబ్దాన్ని భరించలేక.

"సారీ... ఏదో కథ అని చూస్తున్నాను." అని తలెత్తి 'ఏం' అన్నట్టు అద్దంలోంచే చూసింది నిర్మల.

"ఇటు తిరగండీ... ఇంటికొచ్చిన వాళ్ళతో యిలాగేనా వుండటం మాట్లాడ్డం... ఏం పర్వాలేదండీ. ఇదు శేఖర కమిర వుదా మనుకున్నారు? ఇలా తిరుగుదురూ. దిష్టి పెట్టానండి."

"అంత విసుగైతే ఎలాగండీ మోహన్‌గారూ... మనిషి మొహం కన్న ముఖ్యాకాలమిదే మో[illegible] మాట ఇటు తిరిగి కూర్చుంటేనేం. ఒకరినొకరు చూసుకుంటున్నాం గదా చాలదూ?"

"ఒకరినొకరు చూసుకుంటున్నాం! ఎలాగ. ఎక్కడా?" అన్నదాశ్చర్యంగా మోహన్.

"అద్దంలో" అంటూ చిన్న పొడి దగ్గు దగ్గి సిగ్గులు చిగురిస్తూ ఒయ్యారంగా వంగిపోయి నవ్వుకుంది నిర్మల. మల్లెమొగ్గల తోరణంలా జిగేల్మని అద్దంలో మెరిసింది పలువరుస. చిత్తైపోయేడు మోహన్.

"నేనెందుకొచ్చానో తెలుసా?"

"ఎందుకండోయ్?!"

"చాలా సీరియస్ విషయం. ఖబురు చెప్పిపోదామని."

"ఏంటండోయ్ అంత సీరియస్. పెళ్ళి కబురా?"

"ఎగ్జాక్ట్లీ – అదే – ఎంత వేగం పోల్చుకున్నారూ!"

"అం..." అని క్షణం పాటు నిర్ఘాంత పోయింది నిర్మల. వెంటనే తేరుకుని నవ్వు తెచ్చుకుంటూ..

"ఊఁ... చెప్పండి. ఆగిపోయారేం పూర్తిగా చెప్పండి కబురేదో" అని పుస్తకం[illegible] చూస్తూ[illegible] పట్టి పట్టి చూస్తున్నాడు మోహన్. కళవళపడింది నిర్మల.

"[illegible] అక్షింతలు వేయాలంటూ మా నాన్న టెలిగ్రాం కొట్టేడు... నిర్మలగారూ... వెళ్తే ఎదిరించే ధైర్యం నాకు లేదు. మెడవొంచి పీట మీద కూర్చోబెట్టేస్తారు. తప్పించుకోడం నా తరంగాదు. నిర్మలగారూ... నిర్మలా" అంటూ దీనంగా నిర్మల వేపు చేతులు జాచేడు మోహన్.

"ఎంత పుణ్యం చేసుకున్నారండీ మోహన్‌గారూ... ఎంత అదృష్టవంతులూ... ఏ వయసులో జరగవలసిన ముద్దు ముచ్చట్లు ఆ వయసులో జరిగిపోవాలి. సంబరపడి జరిపించటానికింత బలగం వున్నారు మీకు... అంత ఆలోచిస్తారెందుకండీ?!—ఎందుకు తప్పించుకోవాలనుకుంటున్నారూ? పెళ్ళంటే బతుక్కి పెద్ద పండుగ మోహన్. ఎంత నికృష్ట జీవితానికైనా ఆ మధుర క్షణం ఒక వరం—శుభం వెళ్ళిరండి. కం...గ్రాట్యులేషన్స్ మిస్టర్ మోహన్. వెళ్ళిరండి" అంది నిండుగా తొణక్కుండా.



[illegible]

# మీ వయస్సెంతో చెప్పనా?

ఆవంటూ అంటూ కిందటి నెల "జ్యోతి" లో మీరు వినోద గణితం ప్రచురించారు. అంత ఇబ్బంది లేకుండా అంతకంటె తేలిగ్గా అవతలివాడి వయస్సు కనుక్కొనే ఉపాయం నేను విన్నది చెబుతున్నాను చూడండి—

మీ స్నేహితుణ్ణి అతని వయస్సును 9 పెట్టి హెచ్చవేసి, వచ్చిన దానికి అతని వయస్సుని కలపమని, ఎంత వచ్చిందో మీకు చెప్పమనండి. అతడు చెప్పిన సంఖ్యలోంచి ఒకట్ల స్థానంలో అంకెని వదిలేస్తే మిగిలిన సంఖ్యే అతని వయస్సు.

మీ స్నేహితుడి వయస్సు 15 అయితే — దాన్ని 9 పెట్టి హెచ్చవేస్తే 135 దానికి 15 కలిపితే 150 అవుతుంది. సున్నా వదిలేస్తే 15. ఇలాగే మీ స్నేహితుడు తన మనస్సులో అనుకున్న ఏ సంఖ్యనైనా కనిపెట్టవచ్చు అన్నట్టు మీ స్నేహితుడు మీకు చెప్పే సంఖ్యలో ఎప్పుడూ ఒకట్ల స్థానంలో సున్నా వుంటుంది.

**వి. ఆర్. జి. ప్రసాద్, కాకినాడ.**

[అవును. ఇది సులభ పద్ధతే. కాని, దీనివల్ల, మనం తన వయస్సుని ఎలా కనిపెట్టిందీ మీ (మా) స్నేహితుడు ఇట్టే కనిపెట్టేస్తాడు. సం॥]

---

"ఊఁ! అంతేనా నిర్మలా ఎన్నో ఆశలు పెంచుకొచ్చేను. అంతేనా... నిర్మలా" అంటూ శూన్యంలోకి చూస్తూ మొదలుపెట్టేడు మోహన్.

"ఎందుకలా తలతెంబోతున్నావు మోహన్! ఏమైందీ" అని తెల్లబోయింది నిర్మల.

"ఎన్నెన్నో ఊహించుకున్నాను నిర్మలా... నిర్మలా... మీకు అర్థం కాలేకపోతే...."

"ఆఁ!" అంటూ ఒళ్ళంతా కళ్ళు చేసుకుని తలగారు వదిపోయి ఆశ్చర్యంగా మోహన్ వైపు చూసింది నిర్మల.

"ఆహాఁ... మరేం లేదూ. నిర్మల గారూ... మరేం... మీకు అర్థం కాకపోతే, ..." అంటూ

భయపడుతూ పళ్ళు నమిలేడు మోహన్.

"ఆఁ... ఏఁవిఁటీ! మోహన్! మీరు...నన్ను! నిజంగా! ఈ నిర్భాగ్యురాలికి... ఈ జన్మకే... అంత అదృ... మోహన్ మోహన్!" అంటూ అర్ధాంతరంగా మూగబోయి చటాలున మోహన్ వైపు తిరిగి దోసిలి పట్టింది నిర్మల.

ఆమె కళ్ళు చెమ్మగిలి పోయేయి. వర్షంలో కమలాల్లా జలదరించేయి కళ్ళు. జల తరంగిణిలా కంపించి పోయేయి పెదవులు. వీణతీగలా తనువెల్లా కంపించి పోయింది నిర్మల. మూర్ఛవలు పోయింది. శిలా ప్రతిమై పోయింది.

"ఏం చెప్పను!... నేనెలా చెప్పగలను మోహన్... మాటలు రావడం లేదు... నదీనయనుకో ఉన్నట్టు మీరు... నన్ను ... మోహన్!— నాకు — అంత —" అంటూ తన అదృష్టానికి మురిసిపోయి, తన సౌభాగ్యానికి మురిసిపోతూ అంజలి ఘటించి ఎలా కృతజ్ఞత చెప్పాలో తెలియక, ముందుకొచ్చే ఆవేశంలో, పొంగుతున్న సంతోషంలో తడబడి పోయి నోటమాటరాక నిర్విణ్ణురాలై నిలబడిపోయింది నిర్మల.

"అయామ్ సారీ—క్షమించండి మీకేమీ అభ్యంతరం ... అనుకున్నాను ... పొరబడి తొందర పడ్డాను— సారీ" అని చెప్తూ దీన మొహంతో చిన్నబుచ్చుకుని కుర్చీని కోపంగా వెనక్కి తోసేసి నిల్చున్నాడు మోహన్.

"కాదు కాదు. వినండి మోహన్— నే చెప్పేది కొంచెం వినండి మోహన్" అని ఏదో చెప్పబోయింది నిర్మల.

"బాధపడకండి — ఇంకేం చెప్పక్కర్లేదు— బోధపడింది — నోరు జారేను—వస్తాను నిర్మలగారూ— మీ జీవితంలో కల్పించుకున్నందుకు —క్షమించండి — తొందరపడ్డాను" అంటూ విసురుగా వెళ్ళిపోయేడు మోహన్.

పిడుగుపడినట్టు కుప్పలా కూలిపోయింది నిర్మల. మోహన్ మాట చేతలు కప్పుకుంటూ వెక్కి వెక్కి ఏడుస్తూ కూలబడి పోయింది. వెళ్ళిపోయిన మోహన్ వేపు వ్యథతో దుఃఖంతో అర్థం లేని వెర్రి చూపులు చూసింది నిర్మల. చేజిక్కి జారిపోతున్న వరాల మూటవేపు నిశ్చేష్టురాలై పోయి పిచ్చిపిచ్చిగా చూస్తోంది.

"మొద్దు మొహంవా — సిగ్గు విడిచేందుకి సమయా సందర్భాలు లేవూ? — ఇంత వయసొచ్చినా ఇంకా మొహమాటమేనా— వెంటనే 'ఊ' అనలేక ఏదో సోది చెప్పొచ్చేవు. —ఏమైంటూ పోయింది? ఇక ఘోషించు — మొద్దు మొహంవా... అనుభవించవే" అంది అద్దం. మొహం ముడుచుకుని మసగ బారింది.

మొద్దుబారిపోయింది నిర్మల. ముడుచుకుపోయింది నిర్మల.

***

జ్యోతి